సాక్షి
ఆదివారం 17-12-2017

# మహానటుడు అక్కినేని ఆదర్శనీయుడు



యువరత్న అవార్డు అందుకుంటున్న కెప్టెన్ అన్నే దివ్య, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం, పురస్కారాలు అందుకుంటున్న వంగపండు ప్రసాదరావు (రంగస్థల రత్న) , వీవీ బాలకృష్ణారావు (వ్యాపార రత్న), డాక్టర్ జి.జగదీష్ (వైద్య రత్న), ఎం.మనోహర్‌రెడ్డి (సేవా రత్న), షాకీర్ మహ్మద్ (వినూత్న రత్న )

- సుప్రీంకోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్
- ప్రతిభావంతులకు అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానం

ఏలూరు టౌన్: సామాన్య రైతు కుటుంబంనుంచి మహానటుడుగా ఎదిగి అంతర్జాతీయస్థాయిలో ఎందరికో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ఆదర్శంగా నిలిచారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ చెప్పారు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో నాలుగో అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానం స్థానిక శ్రీ కన్వెన్షన్‌లో శనివారం రాత్రి జరిగింది. తొలుత అక్కినేని కుమార్తె నాగసుశీల, ఉమ్మా రాష్ట్రాల హైకోర్టు నాయ్యమూర్తి కె.విజయలక్ష్మి, మేయర్ నూర్జహాన్, వీవీ బాలకృష్ణారావు సతీమణి ఉషారాణి, ఎంపీ మాగంటి బాబు సతీమణి పద్మవల్లిదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. అక్కినేని పురస్కారాల సావనీర్‌ను ఆవిష్కరించారు. జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడుతూ డాక్టర్ అక్కినేని ఎన్నో కష్టానష్టాలకు ఓర్చి మహానటుడుగా సినీ రంగానికి కీర్తి తెచ్చారని చెప్పారు. అక్కినేని కుమార్తె నాగసుశీల మాట్లాడుతూ ఏలూరు, దెందులూరు ప్రాంతాలతో తమ కుటుంబానికి మంచిసంబంధాలు ఉన్నాయని, ఎన్ని జన్మలైనా ఆయన కూతురుగానే పుట్టాలని కోరుకుంటున్నానని చెప్పారు. నాటకరంగ అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏఎన్ఆర్ స్ఫూర్తితోనే తాను రంగస్థల నటుడిగా నేడు ఈ స్థానంలో ఉన్నానని చెప్పారు. చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబికా కృష్ణ మాట్లాడుతూ పల్లెటూరులో పుట్టి ప్రపంచ స్థాయి వ్యక్తిగా ఘనత సాధించిన అక్కినేని అందరికి స్ఫూర్తినీయులు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గొప్ప తత్వాన్ని అక్కినేని ద్వారా నేర్చుకోవాలని తెలిపారు. మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూ స్వార్థం లేకుండా సమాజ సేవ చేసిన వ్యక్తులు ప్రజల మదిలో నిలిచిపోతారని చెప్పారు. జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం అక్కినేని వంటి గొప్ప వ్యక్తులకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర, అధ్యక్షులు డాక్టర్ సీఆర్‌రావు, ఉపాధ్యక్షులు రావు కల్వల తదితరులు పాల్గొన్నారు.

**పురస్కారగ్రహీతలు :**

పురస్కారాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి కె.విజయలక్ష్మి, అక్కినేని కుమార్తె నాగసుశీల చేతులు మీదుగా ప్రదానం చేశారు.

**జీవన సాఫల్య పురస్కారం :** దర్శకుడు డాక్టర్ కాశీనాథుని విశ్వనాథ్

**విద్యారత్న :** గీతం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి

**సినీరత్న :** నటుడు, రచయిత డాక్టర్ గొల్లపూడి మారుతీరావు

**రంగస్థలరత్న :** ప్రజాకవి, జానపద కళారత్న వంగపండు ప్రసాదరావు

**వ్యాపారరత్న :** ఉషా గ్రూప్స్ అధినేత డాక్టర్ వీవీ బాలకృష్ణారావు

**వైద్యరత్న :** ప్రజావైద్యుడు డాక్టర్ గుడారు జగదీష్

**సేవారత్న :** మాయలూరి మనోహరరెడ్డి

**వినూత్న రత్న :** అంధ మేధావి షాకీర్ మహ్మద్

**యువరత్న :** యువతకు స్ఫూర్తిగా నిలిచిన కెప్టెన్ అన్నే దివ్య




ఏలూరులో నిర్వహించిన అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నాలుగో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, హైకోర్టు న్యాయమూర్తి కె.విజయలక్ష్మి, అక్కినేని కుమార్తె నాగసుశీల, కలెక్టర్ కాటంనేని భాస్కర్ తదితరులు

వార్త 16 లో